# విషయాన్ని సూటిగా చెప్పుకుందాం..

కర్ణాటక ఎన్నికల సమగ్ర విశ్లేషణ

ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు అంకెల జోలికి వవెళ్ళని కేంద్ర హెూంమంత్రి బీజేపీ చీఫ్ స్ట్రాటజిస్ట్ అమిత్ షా తన ఇంటర్వ్యూలో మెజారిటీ మార్కు సీట్ల కంటే 15 సీట్లు అంటే 128 సీట్లు గెలుస్తామని అంకెలతో సహా ధీమా వ్యక్త చేశారు. మరో వైపురోజువారీ సర్వేలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూడా 110 సీట్లు గెలుస్తామని గణాంకాలను వెల్లడించింది.రెండు జాతీయ పార్టీలు చాలా నమ్మకంగా గెలుపు ధీమాతో పనిచేస్తున్నాయి. ఐతే గెలుపు ఓటములు మాత్రం వివిధ అంశాల మీద ఆధారపడి ఉన్నాయి. ఒకసారి మొత్తం రాష్ట్రాన్ని భౌగోలికంగా విభజించి పరిశీలిస్తే, దక్షిణ కర్ణాటక మైసూర్ ప్రాంతంలో పాక్షికంగా జరిగే వోటింగ్ పై ఫలితాలు ఆధారపడి ఉంటాయి, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ, జేడి(ఎస్) 2 పార్టీ లు తిరిగి వారి వారి సీట్లు గెలవడానికి ప్రయత్నిస్తుంది. దీనితో పాటు ఉత్తర కర్ణాటక, మధ్య కర్ణాటకలోని గ్రామీణ ప్రాంతాల్లో వోటింగ్ సరళి కూడా ముఖ్య పాత్రే ఉంటుంది. ఎందుకంటే ఉత్తర, మధ్య కర్ణాటకలోని గ్రామీణ ప్రాంతాలలో దేశ సర్వత్రిక ఎన్నికల్లో గెలిచి ఆ తర్వాత వచ్చే శాసన సభ ఎన్నికల్లో వేరే పార్టీ గెలిచిన సందర్భాలు కొక్కోలాలు. సాంప్రదాయబద్ధంగా బీజేపీకి మద్దతిచ్చే లింగాయత్ సామాజిక వర్గ ఓట్లతో పాటు వామపక్ష దళితులలో, మరికొన్ని ఓబీసీ ఓట్లను కైవసం చేసుకునేందుకు బీజేపీ గట్టిగ శ్రమిస్తోంది. కానీ బీజేపీలో ఉన్న అంతర్గత వర్గ పోరు పెద్ద సమస్యగా మారింది.

మొదట్లో బీజేపీ కరుడుగట్టిన హిందూత్వ ప్రచారానికి దూరంగా ఉండి కేవలం కుల సమూహాల మీద దృష్టికి సాధించి నప్పటికి, కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా మేనిఫెస్టోలో అతివాద భజరంగ దళ్ లాంటి సంస్థలపై చట్టరీత్య చర్యలు తీసుకుంటాం అనే ప్రస్తవన రాగానే, కొన్ని నిముషాల్లోనే బీజేపీ మళ్ళీ హిందుత్వ ప్రణాళికతో బిజెపి యంత్రాంగంతో పాటు ప్రధానితో సహా ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పి, ఏబీవీపీవరకు మొత్తం అనుబంధ సంస్థలు హిందూత్వ వాదం అందిపుచ్చుకున్నారు. ఎన్నికల ప్రచారంలో హిందుత్వా, జాతీయవాదంపై దృష్టి మర్లించి కొనసాగించారు.

బీజేపీ ఎన్నికల ప్రచారం కరడుగట్టిన హిందుత్వవాదాన్ని నొక్కిచెప్పడం చేస్తూనే మరోవైపు లింగాయత్, దళితులతో తన కుల సంకీర్ణాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తోంది,బీజేపీ చేస్తున్న ఈ బహుళ ప్రచారం వైరుధ్యానికి దారితీయవచ్చు,ఇది ఖచ్చితంగా పార్టీలో వర్గ విభేదాలను సృష్టిస్తుంది, బీజేపీ మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప వంటి ప్రముఖులు హిందూత్వ ప్రయత్నాలకు ప్రచారాలకు వ్యతిరేకంగా ఉన్నారు.వారు పలుమార్లు బహిరంగంగా వ్యతిరేకత వ్యక్త పరిచారు.ఈ వైవిధ్య ప్రచారం కొంత మేరకు ఉత్తర, మధ్య కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనం కలిగించవచ్చు.



ఒకసారి గత చరిత్ర పరిశీలిస్తే,చారిత్రాత్మకంగా కర్ణాటక హిందువులు కరడుగట్టిన హిందుత్వ భావ జాలానికి పెద్దగా ఆకర్షితులు కాలేదు. కేవలం కొన్ని ప్రాం తాలు ముస్లిం మైనారిటీ లు అధిక సంఖ్య లో గల కోస్టల్ బెల్ట్‌లో కొంత అనుకూలంగా ఉంటూ వస్తున్నారు. బెంగుళూరు హుబ్లీ ప్రాంతంలోని కొన్ని పట్టణ కేంద్రాలు కొంతవరకు ప్రభావం చూపవచ్చు కానీ కర్ణాటక సామాజిక చరిత్రలో హిందుత్వ వాదం పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు, కర్నాటకలోని బిజెపికి చెందిన కొంత మంది బలమైన హిందుత్వ వాదుల నుండి మరిన్ని సందేశాలను గమనించడం జరిగింది.ఇది ఓట్లను సాదించ కపోగా ఇతర అంశాలు ప్రధానంగా ఉండవచ్చు. దశాబ్దా లుగా కర్ణాటకలో రాజకీయాలు ఎలా మారుతున్నాయి



**దన్నంనేని సంపత్ కృష్ణ**

**తెలంగాణ జాగృతి యూరోప్ ప్రెసిడెంట్**

స్వాతంత్ర్యం, 1972 మధ్య 1972లో పెద్ద మార్పు జరిగింది, రెండు ఆధిపత్య కులాల సమూహాలు లింగాయత్‌లు మరియు వొకలింగాలు రెండు గ్రూపులు గ్రామాల్లోనే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో కూడా ఆధిపత్యం చెలాయించాయి, వారు రాష్ట్ర స్థాయి ఆధిపత్యంలో స్థానిక ఆధిపత్యాన్ని అనువదించారు. 1972లో దేవ్‌రాజా తెరపైకి వచ్చి, కర్ణాటక సమాజంలోని సంఖ్యాబలం ఉన్న లింగాయత్‌లు, వొకలిగ బడుగు బలహీన వర్గాలను సమాజంలోని ఇతర వర్గాలకు విజ్ఞప్తి చేయడం ద్వారా తాను అధికారాన్ని గెలుచుకోగలనని ప్రణాళిక చేయడం, తద్వారా విజయం సాధించడం జరిగింది. అప్పటి నుంచి భూస్వామ్య వర్గాల ఆధిపత్యాన్ని బద్దలు కొడుతూ కర్నాటక రాజకీయాల్లో నియమాలు మారుతున్నాయి, ఆధిపత్య భూ యాజమాన్య సమూహాలపై మాత్రమే ఆధారపడకుండా, అధికారాన్ని గెలుచుకోవడానికి, అధికారాన్ని నిలుపుకోవడానికి వివిధ సామాజిక సమూహాల సంకీర్ణాలను కలిగి ఉంటిన్నారు.

1990 సమయంలో, లింగాయత్ ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్, లింగాయత్ వ్యక్తులను రాజీవ్ గాంధీ ఆకస్మికంగా తొలగించడంతో లింగాయత్ మనస్తాపం చెందారు, ఇది లింగాయత్‌లు అధికంగా ఉన్న ఉత్తర మరియు మధ్య కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో కాంగ్రెస్‌కు నష్టం జరిగింది, ఇప్పటికీ గొప్ప ఆర్థిక శక్తిని కలిగి ఉన్న లింగాయట్లు బీజేపీ వైయుపు ఉన్నారు.

1990 సమయంలో లింగాయత్ నుండి సామాజిక లింగాయత్ కమ్యూనిటీ బీజేపీకి మద్దతునిచ్చింది. అప్పటినుంచి కర్ణాటకలో బీజేపీ ప్రధాన శక్తిగా మారింది, హిందుత్వ వల్ల కాకుండా, ముఖ్యంగా లింగాయత్ ల మద్దతు ద్వారా జరిగింది. ఈ రెండు పెద్ద మార్పులుగా చెప్పుకోవచ్చు. చాలా బాగా పనిచేసే ప్రభుత్వాలు కూడా రాష్ట్ర ఎన్నికలలో తిరస్కరణకు గురవుతున్నాయి, ప్రజలు ఎవరు అధికారంలో ఉన్నారో వారికి ప్రత్యామ్నాయం వైయుపు చూస్తాన్నారు. దేవరాజ్ మరియు హెడ్జ్ లాంటి అద్భుతమైన నాయకులు చుసిన కర్నాటక రాజకీయాల్లలో, కాంగ్రెస్‌లో ప్రత్యేకించి బలమయిన నాయకుల పేరు ప్రతిష్టలు దక్కిన్నప్పటికీ, బీజేపీకి యడ్యూరప్ప చాలా నిరంకుశ పాలనా, సమర్తవంతమయిన పాలనా అందిచడం లో విఫలం కావడం, తో బొమ్మై ని ముఖ్య మంత్రిగా చేసినప్పటికీ అతను హిందుత్వ ప్రచారానికి లోబడి ఉండడం వాళ్ళ లింగాయత్ గ ప్రచురణ పొందలేక పోయారు .

**రాష్ట్ర స్థాయి ఎన్నికలు వర్సెస్ జాతీయ ఎన్నికలు**

నరేంద్ర మోడీ ప్రచారం కొంత ప్రభావం చూపినప్పిటికి , కర్ణాటక ప్రజలు జాతీయ మరియు రాష్ట్ర రాజకీయాలలు స్పష్టమయిన భేదాన్ని గతం లో చూసాం , 1984 లోక్‌సభ ఎన్నికల్లో రాజీవ్ గాంధీ సానుభూతితో 28కి 27 లోక్సభ సీట్లు వచ్చినప్పటికీ , జనతా ప్రభుత్వం 9 వారాల తర్వాత కాంగ్రెస్‌ను చిత్తు చేసిన చరిత్ర ఉంది . మొత్తం సీట్లకు ఓట్ల శాతానికి చాల బేధం ఉన్నప్పకిటికీ , కాంగ్రెస్ గణనీయమైన లాభాలు పొందబోతుంది , %ఎయిజూ% కొన్ని నష్టాలను చవిచూడబోతున్నట్లు గ్రౌండ్ నుండి తగినంత సూచనలు ఉన్నాయి, %జీఋూ% దక్షిణ జిల్లాలలో గణనీయమైన నష్టాలను చవిచూడవచ్చు, బహుశా కాంగ్రెస్ మొదటి స్థానంలో ఉంటుంది, ఆపరేషన్ లోటస్ నుండి దూరంగా ఉండడానికి వారికి స్పష్టమయిన మెజారిటీ అవసరం.

# బీఆర్ఎస్ పార్టీకి యువతే బలం

- యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- కష్టపడే వారికి బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- క్యాంపు కార్యాలయంలో పార్టీ యువజన విభాగం నాయకులతో ప్రత్యేక సమావేశం



**శామ్, మే 09(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ పార్టీకి యువతే బలం అని, యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కష్టపడే వారికి బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మణుగూరు మండల/పట్టణ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులతో ప్రత్యేక సమావేశమై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి యువతే బలమని, పార్టీ బలోపేతానికి యువత సైనికులా పనిచేయాలని, ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో యువజన విభాగం నాయకులు విద్యార్థి భాగం నాయకులు మరింత కృషి చేయాలని, రాజకీయాల్లో యువకులదే కీలక పాత్ర పోషించనున్నారు. గ్రామాలలో మరింత పనిచేయాలని, పార్టీ అభివృద్ధితోపాటు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అన్నారు. పార్టీ అభివృద్ధి నమ్మకంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను గులాబీ జెండా అండగా ఉంటుంది అన్నారు. పేదల అభ్యున్నత కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ లక్ష్యసాధన దిశగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు అంతా ఒకటేనా అని అందరిని కలుపుతూ ముందుకు సాగాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలి అన్నారు, ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల కృషి చేయాలని పిలుపునిచ్చారు.

